

పాలగుమ్మి పుండరీకాక్షుడు

స్నేహ భాగ్యవతీ! విజయలక్ష్మీ!!

నాలుగు నిండు వసంతులు వెళ్ళిపోయినా, ఎక్కడా, ఏ రూపంలోనయినా కనిపించని నేను ఈనాడు ఇలా దర్శన మిస్తున్నందుకు ఆశ్చర్యపోతున్నావు కదూ! ప్రశాంతంగా సాగిపోతున్న నీ జీవన వాహినిలో నా ఈ లేఖ వచ్చి సుడిగుండాలు రేపుతుందేమో అని భయపడుతున్నావు కదూ!

ఈ సరికి శ్రీవారి ప్రేమమధూ వారధిలో మునిగిపోయి, నిన్ను నేనేకాదు, ఈ ప్రపంచాన్నే మరచిపోతూ ఉంటావని. వారి కౌగిలిలో మురిసిపోతూ ఉంటావని పట్టపగలే కలలు కంటున్నాను. నా కలలను నిజరూపానికి తీసికొని రమ్మని ఆ దేవదేవుని మొక్కని రోజు లేదు. మీ పెళ్ళికి వచ్చి మీ దంపతులిద్దరినీ ఆశీర్వదించాలనుకొన్నాను. కాని నన్ను అసలు పిలువనేలేదు. పిలువకపోయినా నాకు తెలిసివుంటే వచ్చేవాడిని, నా నుండి దూరం అయిపోయినందుకు నాలో ద్వేషం ఉందేమో అని భయపడ్డావేమో! నీమీద ప్రతీకారం తీర్చుకొంటానని అనుమానించావేమో! లేకపోతే నీ పెళ్ళి నాకు తెలియకుండా జరిగేదికాదు. విజయా! నాలో ఏమీలేదు. నీమీద అభిమానం, అనురాగం ఏమాత్రమూ చెక్కు చెదరలేదు. నా కున్న కోరిక ఒక్కటే విజయా! నీవు సుఖంగా ఉండాలని! నీవు సంతోషంగా వుండాలని! అంతే!

పోనీ విజయా! జరిగిపోయింది. కనీసం ఇప్పుడయినా ఒక్కసారి మీ ఇద్దరూ వస్తే చూడాలనివుంది. నా కోరికను తీర్చవూ? నాకులేని మహాభాగ్యాన్ని పొందగలిగిన ఆ అదృష్టవంతుని చూడాలని వుంది విజయా!

నీవు మేడలో హంసతూలికా తల్పంపై శయనించే మహారాణివి. ఆ మేడలోనే పనిచేసే మనిషిని నేను. అయినా నన్ను నీవు ప్రేమించావు. నేనూ నిన్ను ప్రేమించాను. కాని మన మధ్య ఎలాంటి అనురాగబంధాన్నైనా అనుమతించదీలోకం. అనుమతించగల విశాలహృదయం దానికిలేదు. అందుకే మనమధ్య అంతస్థులు, కులాలు అనే అడుగోడలు నిర్మించింది. మనలను వేరు చేసింది. విజయా! ఒకసారి నాతో అన్నావు గుర్తుంది కదూ! మన మధ్యనున్న అనురాగబంధం జన్మ జన్మల అనుబంధం అన్నావు. జన్మ అనేది నిజమైతే వచ్చేజన్మలో మన ఇద్దరినీ ఒకే కులంలో ఒకేస్థాయి కుటుంబంలో జన్మ నీయమని దేవుని ప్రార్థిద్దాం అని అన్నావు. అలాగే విజయా! అలాగే!

విజయా! నీవు కోరుకొన్నట్లుగా నేనూ పెళ్ళి చేసికొన్నాను. ఈ వార్త నీకు చెప్పలేని ఆనందాన్ని ప్రసాదిస్తుందని నాకు తెలుసు. అందుకే విజయా! ఈ జాబు వ్రాస్తున్నాను. నిన్ను ప్రేమించిన హృదయంతో మరో మనిషిని ప్రేమించలేనేమో అని భయపడేవాడిని. నేను ఎంతటి నటుడినయినా 'ఆమె' ముందు ప్రేమిస్తున్నట్లు నటించలేను.

వటించి ఆమెను మోసం చేయలేను. అందుకే ఆనాడు 'నేను మరి ఈ జన్మకు పెళ్ళి చేసికోను' అని అన్నాను. కాని నీవు పెళ్ళి చేసికోమని బలవంతం చేసావు. అలా అని నా చేత ప్రమాణం చేయించుకొన్నావు కూడ.

నీ కిచ్చిన మాటకోసం పెళ్ళి చేసికొన్నాను. అంతేకాదు పెళ్ళి చేసికొని తీరవలసిన సమస్య నా కెదురైంది!

ఎలా పెళ్ళి చేసికొన్నానో. ఎందుకు పెళ్ళి చేసికొన్నానో, పెళ్ళి చేసికొన్న తరువాత నా జీవితం ఎలా తయారైందో అన్నీ నీతోనే చెప్పుకోవాలనిపిస్తుంది. నీకన్న ఆప్తులు, అభిమానులు నాకు మరెవ్వరున్నారు విజయా!


విజయా! నీవు నా నుండి వెళ్ళిపోయిన తరువాత పూర్తిగా ఏకాకినైపోయాను నేను. ఈ ప్రపంచమంతా ఏదోలా తయారైంది. హృదయ సీమలో నీవు మెదులుతూ వుండగా నిద్ర పోవాలనిపించేది కాదు? తినాలనిపించేదికాదు. అదోరకమైన బాధ నేను వర్ణించలేను. నిన్ను తలచుకొంటూ రోజులు గడిపి వేయటం నాకు అలవాటయిపోయింది. నా స్థితిని చూసి వదిన కుమిలిపోయేది. ఇంతలోనే నర్సింగ్ హోమ్ నుండి పిలుపు వచ్చింది నన్ను చక్రవర్తిగారు డాక్టరుగా చేరమన్నారు. వదిన బలవంతంతో అంగీకరించక తప్పలేదు.

అంగీకరించినా 'డాక్టర్'గా నా కర్తవ్యాన్ని నేను నిర్వహించగలనా అనే సందేహం నాలో లేకపోలేదు. అనుక్షణం నీ గురించే నేను నా రోగుల ఆరోగ్యాన్ని పరిరక్షించగలనా అని భయపడేవాడిని.

జీవితంలో కొన్ని సంఘటనలు కేవలం మనిషిలో మార్పును తీసికొని రావాలనే జరుగుతాయేమో!

నేను నర్సింగ్ హోమ్‌లో చేరిన మొదటిరోజునే నన్ను నా జీవితాన్ని ఒక్కసారిగా మార్చివేసిన సంఘటన జరిగింది.




ఆ వేళ మొదటిరోజు కాబట్టి రోగులు అంతగాలేరు. ఈసరికి నేనేమి చేస్తుంటానో అని తలపోస్తున్నాను నేను. ఇంతలోనే పది గంటలు దాటిపోయింది. క్రొత్తరోగులు వచ్చే అవకాశం లేదు. నాకు నిద్ర రావటంలేదు. నీ ఉత్తరాలు తీసికొన్నాను చేతిలోనికి. ఏదో తృప్తి అందులోనే! కాని కొంత సేపటికి నా ఏకాంతాన్ని భంగంచేస్తూ కొన్ని విషాద స్వరాలు వినిపించాయి. కొంతమంది మనుషులు ఒక పసిపాపాయిని తీసికొని వచ్చారు. వారిని నచ్చచెప్పి, రోగిని పరీక్షించాను మరణంతో పోరాడుతూ. విసిగి వేసారిపోయి నట్టున్నాడు. మరి కొంచం సేపటికి మరణమే జయిస్తుందేమో అనిపించింది. రోగితో వచ్చిన వారిలో ఒక ముసలమ్మ ఉంది. నా పాదాల మీద పడి దీనాతిదీనంగా విలపించింది.

ఆ పాపాయి ప్రాణం కాపాడితే ఎంతకష్టపడైనా నేను కోరుకొన్నంత ధనం ఇస్తానంది. తల్లిదండ్రులు లేని ఆ పసికందును కాపాడమంది. ఆమె దీనావస్థను చూసి నాలోని 'డాక్టర్' ఒక్కసారిగా నిద్ర లేపింది. "చూడండి, పరిస్థితి దాటిపోయింది. అయినా నాలో శక్తి వున్నంతవరకు ప్రయత్నిస్తాను. తరువాత దేవుడేవున్నాడు" అన్నాను. అంతేకాదు, అంతరాత్రివేళ ఆపరేషన్ చేయటానికే పూనుకొన్నాను. నాలోని ధైర్యానికి, పట్టుదలకు అందరూ ఆశ్చర్యపోయారు. చేతులకు గ్లోవ్సు వేసికొంటున్నప్పుడు సిస్టర్ అంది "వద్దు డాక్టర్! అసలే కేసు సందేహంగా వుంది. మీరు చేయి పెట్టకండి. మొట్టమొదట రోగే చనిపోతే మీ భవిష్యత్తు చీకటిమయమైపోతుంది డాక్టర్! దయ వుంచి నా మాట వినండి" అంటూ ఏదో


మా ఖాతాదారులకు అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు

అందమునకు మన్నికకు "జయంతి శంకర్"

బనియన్లనే వాడండి

తయారుచేయువారు :

శ్రీ కళ్యాణి హొజైరీస్

తెనాలి (ఆంధ్ర)

చెప్పింది. నవ్వేశాను నేను "ఫరవా లేదు సిస్టర్! నా కర్తవ్యాన్ని ముందు పూర్తి చేయనీయండి" అంటూ నే మొదలు పెట్టాను. పరికరాలు చేతి లోనికి తీసికొనేముందు దైవాన్ని, నిన్ను తలచుకొన్నాను. నిన్ను తలచుకొని మొదలుపెట్టే ప్రతి కార్యంలోనూ నాదే విజయం విజయా! శ్వాసనాళాన్ని సరిచేసి ఊపిరి ఆడేట్టు చేసేందుకు నాకు రెండు గంటలు పట్టింది.

నా శ్రమ ఫలించింది. నా అదృష్టం పండింది. మరణమే నా ముందు తల వంచి వెళ్ళిపోయింది. మరునాటికి పిల్లవాడు మంచంలోనుండి నవ్వుతూ కనిపించాడు. నాలో నేనే పొంగిపోయాను. నా చేతితో నేనే ప్రాణం పోసినంతగా గర్వించాను. అంతటి ఆనందాన్ని నేనంత వరకు అనుభవించలేదు. అప్పుడే నాలోని డాక్టర్ మీద నాకు నమ్మకం కలిగింది. ఆ ఆనందాన్ని శాశ్వతం చేసికోవాలను కొన్నాను. నాలోని సర్వశక్తులూ వైద్య సేవకే వినియోగించాలని నిర్ణయించు కొన్నాను. మదిలో నీ గురించి మెదిలే ఆలోచనలను మరోవైపుకు త్రిప్పికొనేందుకు ఇదే అవకాశంగా తీసికొన్నాను.

ఎంతసేపూ నాకు కావలసింది నా రోగుల ఆరోగ్యం. అంతే! నా కాలమంతా నర్సింగ్ హోమ్‌లోనే గడిపేవాడిని. ఒక్కక్షణం కూడ తీరిక దొరకకుండా నాకు నేనుగా పని కల్పించుకొనే వాడిని. నా రోగులకు అన్ని సదుపాయాలు నేనే స్వయంగా చూసుకొనే వాడిని. అందులోనే ఏదో తృప్తి, ప్రశాంతి నాకు దొరికేవి! రోగి సంతోషిస్తే నేనూ సంతోషించేవాడిని. బాధపడితే నాకు తెలియకుండానే నా మనసు బాధ పడేది. అప్పుడనిపించింది నేను ఒంటరవాడిని కాదని!

విజయా! నాలోని మమతానురాగాలను కేవలం ఒక్క మనిషికే కాదు నా రోగులందరికీ పంచిపెట్టగల శక్తి నిచ్చావు. మామూలు మనిషికి సాధ్యం కాని మహత్తర శక్తిని నాలో ప్రేరేపించావు నీలోని స్వార్థత్యాగంతో నన్ను, నా జీవితాన్ని పునీతం చేసావు. నన్నే తరింపచేసావు. నువ్వే 'స్త్రీ'వి విజయా! 'స్త్రీ'వి.

సుమారు ఒక సంవత్సరం ఇలానే జరిగిపోయింది. వదిన అప్పుడప్పుడు వచ్చేది. వచ్చినప్పుడల్లా పెళ్ళి చేసికొమని వత్తిడి చేసేది. కాని నాకు పెళ్ళి మీద మనసు లేనిదే ఎలా? ఈ జీవితమే నాకు హాయిగా తృప్తిగా ఉంది. ఒకవేళ నేను 'ఎవరినో' పెళ్ళిచేసికొన్నా 'ఆమె'ను నేను సుఖపెట్టలేను. ప్రతి భార్య భర్తనుండి ఆశించేది అనురాగం అభిమానం నేను ఆమెకు ఇవ్వలేను. ఆ శక్తి నాలో మరి లేదు. నేనేం చేయను? నేను ప్రేమించగలిగింది ఒక్కమనిషినే! పెళ్ళి చేసికోవాలను కొన్నదీ ఆమెనే! కాని ఆమె నా నుండి దూరంగా వెళ్ళిపోతే నేనేం చేయగలను? ఇన్ని చెప్పినతరువాత వదినలోని ఆశల దీపం ఆరిపోయిందేమో నా ముందు నిలద్రొక్కుకోలేక ఏడిచింది. నేను కన్నతల్లిలా ప్రేమించిన వదిన కంటినీటిని చూసి అయినా నా హృదయం మారలేదు. నేనొక బండరాయి నయిపోయాను.

కాని విధి నిర్ణయం ఒకటి అయితే మరొకటి ఎలా జరుగుతుంది? శక్తులన్నీ ఒకేసారి మనిషిమీద పనిచేసి ఆ మనిషినే కొన్నిసార్లు మార్చివేస్తాయి. కాని నా అదృష్టవశాత్తు విధి నా జీవన పథాన్నుండి తొలగించినా, నన్ను మరో అందమైన లోకంలోనికి నెట్టివేసింది.

ఒకనాడు ఎవరో ఒక 'స్త్రీ'ని తీసికొని వచ్చారు. బాగా గాయపడి స్పృహ లేని స్థితిలో వుంది. ఆమెను నా కప్పగించి వచ్చినవారు వచ్చినట్లే వెళ్ళిపోయారు.

ఎంతో శ్రమపడి నయంచేసాను. వారం రోజులలోనే ఆమె చాలవరకు కోలుకొంది. మరి వారం రోజుల తరువాత డిచ్చార్జ్ ఇచ్చేస్తాను. అయినా ఇంతవరకు నాతో ఆమె మాట్లాడలేదు. నేను మందు ఇస్తే తీసికొనేది. 'సిస్టర్' ఇస్తే తీసికొనేదికాదు. అలాగే భోజనం. చేతులకు కట్లు కట్టి వుండటంవల్ల నేనే స్పూన్‌తో తినిపించేవాడిని. నా రోగు





మా ఖాతాదార్లకు సంక్రాంతి శుభాకాంక్షలు

జెమినీ బ్రాండ్ కాఫీ ఏలూరు

అనేకవేల ప్రజానీకముచే కొనియాడ బడుచున్న మా
జెమినీ బ్రాండ్ కాఫీ పొడినే ఎల్లప్పుడూ వాడండి.

ప్రొ॥ చెన్నా సత్యనారాయణ అండ్ బ్రదర్స్

లకు సేవ చేయటంలోనే నాకు తృప్తి. ఆ ఆనందంలో నేను నన్నే మరచిపోతాను.

అంతవరకు ఆమెను పరికించి నేనూ చూడలేదు. అన్నీ నీ పోలికలే! ఇద్దరినీ వేరుచేయటం క్రొత్తవారికి సాధ్యం కాదేమో! అయినా నీ ముక్కులోని పౌష్టవం ఆమెకు లేదు. ఆమె కనుల లోని కాంతి నీ కనులలో లేదు. ఇద్దరి పెదాలూ ఒకేలా వున్నా నీ మందహాసం లోని అందం ఆమె నవ్వులో లేదు. ఆమె చిరునవ్వులోని పవిత్రత, అమాయికత నీ నవ్వులో లేవు.

"మీ పేరు చెప్పండి" రికార్డులో పేరు రాసుకోవాలనే అభిప్రాయం ఆమెలో కలిగిస్తూ అన్నాను. కాని ఆమెను మాట్లాడించాలనే నా ప్రయత్నం ఆ గొంతులోని మాధుర్యాన్ని చవి చూడాలనే నా కోరిక.

ఆమె చెప్పలేదు. తల వంచుకొంది. మళ్ళీ సౌమ్యంగానే అడిగాను. కంట తడిపెట్టుకొంది "చూడండి! నేనేమీ చేయలేను. విషయం ఏమిటో చెప్పండి" ఆమె కన్నీటిని సుతారంగా తుడిచివేస్తూ అన్నాను.

అభినయ సౌంజ్ఞ చేస్తూ చెప్పింది. నోరులేదు! మూగది!!

ఎదురుచూడని ఈ అఘాతానికి కొన్ని క్షణాలవరకు తట్టుకోలేకపోయాను. అంతటి సౌందర్యంతో విరాజిల్లే ఆమెను మూగ మనిషిగా ఊహించుకో లేకపోయాను.

'బాధపడకండి మీవారు ఎక్కడున్నారో చెప్పండి. అక్కడికే పంపించి వేస్తాము' ఈసారి మరీ ఏడ్చింది.

'మీరు మరీ పసిపాపలా ప్రవర్తిస్తే నేనేం చేయాలో నాకు తోచటం లేదు. నా పరిస్థితి ఆలోచించండి. ఏడిస్తే మన లోని బాధ తీరిపోతుందా? ధైర్యంగా ఉండండి. అపైన మీకు సహాయం చేసేందుకు నేనున్నాను. నాతో అన్నీ చెప్పండి' ఆమెమీది జాలితో నాహృదయం నిండిపోయింది. ఆమె కొంచెం ధైర్యం తెచ్చుకొంది. విషయం చేతలతో వివరించింది. చిన్నతనం నుండీ నోరు లేదు. గురు తెలియని స్థితిలోనే తలిదండ్రులకు దూరమై, బీదరికంలో బ్రతుకుతూ వచ్చింది. పెద్ద అయినతరువాత తన శీలాన్ని కాపాడుకోవటమే ఒక పెద్ద సమస్యగా తయారైంది. అందుకు పరిష్కారంగా వున్నఊరువిడచి, మరో ఊరువచ్చి నూతిలోపడి ఆత్మహత్య ప్రయత్నం చేయటం ఆ ప్రయత్నం విఫలంకావటం, విపరీతంగా గాయాలు తగలటం అన్నీ వివరించింది. ఆమెను చూసిన తరువాత నిజమే అని అనిపించింది. ఆ స్థితిలో ఆమెను విడచిపెట్టటం నాకిష్టం లేదు. ఆమెమీది జాలి, సానుభూతి తారస్థాయి నందుకొన్నాయి. నాతోనే ఉంచుకోవాలను కొన్నాను.

'పోనీ బంధువులెవరైనా ఉన్నారా?' అడిగేను.

లేరన్నట్లు తల అడ్డంగా తిప్పింది. నా అనుమానం తీరిపోయింది.

ఆ సాయంత్రం నేను క్వార్టర్సుకు వెళుతున్నపుడు నాతో ఆమెనూ తీసుకొని వెళ్ళాను. నాతో ఆమెను చూసిన పని మనిషి సీతమ్మ ఆశ్చర్యపోయింది. నేను చదువుకొనే రోజులనుండీ సీతమ్మ నాదగ్గరే ఉందని నీకు తెలుసుకదూ!

'సీతమ్మా! ఈ అమ్మాయికి ఎవరూ లేరట. మనదగ్గరే ఉండనీ జాగ్రత్తగా చూసుకో.' అంటూ ఆమెను అప్పగించాను.

"అలాగే బాబుగారు!" ఆ అమ్మాయి తల నిమురుతూ ప్రేమగా అంటున్న సీతమ్మను మనస్సులోనే అభినందించుకొన్నాను.

'నీ ఇష్టం' అని వెంటనే నర్సింగ్ హోమ్‌కు వెళ్ళిపోయాను నేను నా నీడలో ఆమె చాలవరకు స్థిమితపడింది.

ఒకనాడు సీతమ్మ నా ప్రక్కవేస్తూ అంది. 'బాబుగారు! ఒక్కమాట అంటాను. ఏమనుకోకండి బాబుగారు!" ఫరవాలేదు చెప్పమన్నాను నేను.

ఆమె చెప్పటానికి సంకోచిస్తున్నట్లనిపించింది.

"చూడు సీతమ్మ! నీమనస్సులో నున్నది చెప్పకపోతే నాకెలా తెలుస్తుంది?"

"ఆ అమ్మాయి....ఆ అమ్మాయి.."

"ఊ ఆ అమ్మాయి ఏమంటోం దేంటి?"

"అదికాదు బాబుగారూ! ఆ అమ్మాయి ఎంతదాక వుంటుంది బాబూ!"

అంటూనే నా ముఖం చూసింది,

"ఎంతవరకేంటి? ఎప్పుడూ మన దగ్గరే ఉంటుంది. ఎవరూలేరట. పాపం! ఉండనీ!! నీకూ తోడుగా ఉంటుంది! నాలో ఏ భావమూ ఆమెకు కనిపించ లేదు.

"అదికాదు బాబుగారూ! ఎప్పుడూ మనదగ్గరే ఉంచుకోగలము?"

## సరిగా గ్రహించిన వ్యక్తి

ఆల్బర్ట్ ఎయిన్‌స్టీన్ ఒక స్నేహితుని – అతని వధువును ఆశీర్వదించాడు. కొన్నిఏళ్ళకు పిమ్మట వారు తమకు పుట్టిన బిడ్డకు 18 నెల్ల శిశువును గనివచ్చి చూపించారు. ఆ బిడ్డ ఎయిన్‌స్టీన్ చూడగానే జారూవాడా ఎగిరిపోయేట్లు రాగాలు మొదలుపెట్టాడు. ఆయన ఆ బిడ్డను తట్టుతూ "నన్నుగురించి నువ్వు ఏమనుకొంటున్నది చెప్పినవాడవు– ఇన్ని సంవత్సరాలకు నువ్వొకనిపించావు" అన్నాడునవ్వుతూ.

"అదా! ఫరవాలేదులే! ఆమాత్రం మనం భరించాలి తప్పదు మరి!"

నవ్వేశాను నేను.

"నా చల్లని తండ్రి! మీ నీడలో ఎంతమందైనా సురక్షితంగా ఉండగలరు చిన్నవారై పోయారు లేకపోతే చేతిలెత్తి దండం పెట్టేదాన్ని. కాని...." అంటూ ఆగిపోయింది.

"పోనీలే! ఆ పనిమాత్రం చేయకు గాని నీ అనుమానం ఏంటో చెప్పు" మరోసారి నవ్వేసాను.

"మరేమీకాదు బాబు! పెళ్ళికానిపిల్ల ఇక్కడ ఎంతకాలం ఉండగలదు? ఉంటే ప్రజలు ఏమనుకొంటారు...."

"సీతమ్మా!.... అలాగా...."

"ఔను బాబుగారూ! ఆ అమ్మాయిని...." సాహసించలేకపోయింది సీతమ్మ.

ఏం చేయాలో నాకు తోచ లేదు. నాలో సంఘర్షణ చెలరేగింది.

"ఇంకా ఆలోచన ఎందుకు ఆమెను వెళ్ళిపోమను! ఇక్కడేఉండి, ఆమెను నిన్ను ప్రజలు అపార్థం చేసికొంటారు" మనస్సు చెప్పుతుంది.

"ఆమెను వెళ్ళిపోమనాలా? ఎక్కడికి వెళ్ళిపోతుంది? వెళ్ళి ఈ సమాజంలో బ్రతకగలుగు తుందనేనా నీ ఉద్దేశం? ఈసారి ఆమె ఆత్మహత్య చేసికొంటే అందుకు కారణం నువ్వే అవుతావు" నా తరఫున అంతరాత్మ ఎదురుతిరిగింది.

"అలాగని ఎంతకాలమని ఉంచుకోగలవు!"

"ఎంతకాలమైనా సరే!" ఈసారి నాలోని 'నేను' జవాబుచెప్పాను.

"కాని వయసులోనున్న స్త్రీని, ఏమీ సంబంధం కాని 'స్త్రీ'ని నీదగ్గరరుంచుకొంటే లోకం నిన్నుచూసి నవ్వుకొంటుంది."

"అయితే.... అయితే ఆమెను పెళ్ళి చేసికొంటాను!" జవాబు ధైర్యంగా ఉంది.

# ఆరని తెలివి

## డాక్టర్ మాదిరాజు రంగారావు

★

నీవు ఎవరో తెలియదు నాకు
ఎప్పుడూ రాత్రిప్రొద్దుపోయేవస్తావు
అప్పటికి నేను పడుకొంటాను
నీ అడుగుల చప్పుడు వినిపిస్తుంది
వినివినిఇప్పటికెంతగాఅలవాటైంది?
ఇది విననిరోజున నిదురపట్టదు

నేను లేచీ లేవకముందే, ఉదయం
నీవు వెళ్ళిపోతావు
తెరచి కిటికీనుండి వెతికేకళ్ళకు
నీ ముఖం కన్పించదు.
ఏదో పని ఉన్నట్లుగా పరుగెత్తి
నీకు ముందుగా నడచి, మరలి
ముఖం చూడాలనిపిస్తుంది రోజూ
ఇంతవూ కదలే ఓపికాలేదు
ఇక పరుగెత్తడం కలలోనే.

నేను లేచి ఉన్నపుడు
ముఖ్యంగా పగలంతా
మనమధ్య అంతరాయం
మేఘంవలె ఆవరించి
శూన్యహృదయంలో

అనురాగపు మెరవులతో
ఏదో అలౌకికానుభూతి
అనిదం పూర్వంగా కలిగిస్తుంది.

నేను పడుకోగానే దొంగా !
తెలిసినట్లు ప్రవేశించి,నగ్న మతివై
నేను మేల్కొనగానే ఏమీ
తెలియనట్లు
వెళ్లిపోతావు ! గతసరి వేమంతో

ఇప్పుడు తెలిసింది
నీ ముఖం చూపనిక !

అవును లీలగా గుర్తుకు వస్తున్నది
విస్మృతమై అట్టడుగున పడిఉన్నది
నీ అడుగుల చప్పుడు దగ్గర
అయిన కొద్దీ రాత్రి
శరీరం మొగిలో ఉడువుల్లో
మసలుతుంది
మనస్సు రెక్కలు విప్పి ఎక్కడికో
తేలిపోతుంది
నా ముఖం! ఏమీ జ్ఞాపకముంటుంది
ఆరని తెలివి నీటిలో మునిగాక!

"పెళ్ళా?" ఎగతాళి చేసింది మనస్సు

"ఔను పెళ్ళే!"

"పిచ్చివాడా! నీవు పెళ్ళిచేసికొంటావు. మరి ఆమెను ప్రేమించగలవా?"

"...................."

నీవు చూపుతున్న జాలి, సానుభూతి తలచుకొని అదే ప్రేమ అని భ్రమపడమన్నావా ఆమెను?"

"లేదు, ఆ జాలినే అభిమానంగా, ప్రేమగా మార్చుకొంటాను. ఆమెను ప్రేమిస్తాను."

"అయితే విజయమీద నీ కున్న ప్రేమ నటనేనా?"

"కాదు. నేను పెళ్ళిచేసికొన్నానని తెలిస్తే విజయ సంతోషిస్తుంది. నన్ను తలచుకొని మురిసిపోతుంది."

ఆఖరుకు నేనే గెలిచాను. ఆమెను పెళ్ళిచేసికోవాలనే నిర్ణయానికి వచ్చాను. అదే విషయం సీతమ్మతో చెప్పాను.

"బాబుగారూ నాతో పరిహాసమాడుతున్నారు" నవ్వాలని ప్రయత్నంచేసింది

"లేదు మనస్ఫూర్తిగానే చెప్తున్నాను"

"బాబూ! మీరు ఆ మూగపిల్లను....' వింతుగా నవ్వేశాను నేను.

"ఆమె మూగదని ఎవరన్నారు? ఆమె భాషను అర్థం చేసుకోలేని మనమే మూగవాళ్ళం చెవిటివాళ్ళం."

ఇక లాభంలేదనుకొని వెళ్ళిపోయింది.

ఆమె ఇంట్లో అడుగుపెట్టిన కొన్ని రోజులకే చాలమార్పువచ్చింది. అంత వరకు ఇల్లుకూడ నాకు నర్సింగ్ హోమ్ లోనే కనిపించేది. మరికొన్ని రోజులకు తనే వంటచేయటం మొదలుపెట్టింది. అంతేకాదు నన్ను ఇంట్లోనే భోజనం చేయమంది. ఆమెచేతిమీదుగా భోజనం చేస్తున్నపుడు నాకేదో క్రొత్తగా అనిపించింది. అందులోనే ఏదో తీయదనం. ఏదో ఆనందం.

ఒకనాడు ఆమెను, సీతమ్మను కారులో పట్టణం పంపించి బట్టలు తెచ్చుకోమన్నాను. ఆ బట్టలలో ఆమె అందం మరీ ప్రకాశించింది. ఆకట్టు, ఆబొట్టు అన్నీ నీవే! ఒక్క నోరుంటే అంతా నీవే!!

ఆమెను చూస్తున్నప్పుడల్లా నాలో ఏదో సంచలనం రేగేది. నీ ఎడబాటులో బంతరాయిగా మారిన నా హృదయం ఆమె సమీపంలో కొంచెం కొంచెంగా, తనకు తానుగా ద్రవీభవనం చెందటం మొదలెట్టింది. నన్ను ప్రేమతో అభిమానంతో చూసేది. నా రాకకోసం వేయి కనులతో ఏదురుచూసేది. నేను ఇంట్లో ఉన్నంతసేపూ నా నీడలా ఉంటూ నాకు సేవచేయాలనే ప్రయత్నించేది.

నా జీవితానికి మరి వసంతం రాదేమో అని అనుకొన్నాను. కాని ఆమె నన్ను మళ్ళీ మనిషిని చేయగలదనీ, తనలోని రాగంతో, అనురాగంతో నా జీవితంలో నిత్యవసంతాన్ని సృష్టించగలదనీ ఆశకలిగింది. నేనూ మనిషినే విజయా.

ఆమెపట్ల నా హృదయంలో నున్న జాలి, సానుభూతి, అభిమానం అన్నీ క్రమక్రమంగా 'ప్రేమగా' రూపం మార్చుకొంటున్నాయి.

ఆవేళ సాయంత్రం ఇంటికి వచ్చేటప్పుడు మల్లెపూలు నేనేవెళ్ళి తెచ్చాను.


ప్రియమిత్రులకు, ఖాతాదారులకు
సంక్రాంతికి మా శుభాకాంక్షలు ★

రత్నా సిల్కుప్యాలెస్

మీరు ఎన్నుకొనే 'సరికొత్త డిజైన్లలో'
అందమైనవి. అనేకరకములలో, ముచ్చటైన
★ రంగులలో, మిలమిలా మెరిసే
అతి మనోహరమైన ప్రింటులతో,

ప్యూర్ పట్టు, సిల్కులు, టెర్లిన్, కాటన్,
టెరికాటన్, రేయాన్, షాప్లెయిన్స్ వగైరా ★
ఎన్నో సరికొత్త సరుకులు వచ్చినవి.
మా వద్ద కొని మీరు ధరించి అతిసుందరంగా
కనిపించండి
నమస్తే!
ఫోన్ నెం. 51 ప్రొప్రయిటరు
వీరమాచనేని రత్నం - గుడివాడ



Grams : LOKMAYAHAR Phone 73407

ప్రపంచమంత ప్రఖ్యాతిపొంది లక్షంతర
జనులు ఉపయోగించుచున్న

లోకామయహర కస్తూరిమాత్రలు

ఈ మాత్రలు అలాగే సేవించినను లేక తాంబూలములో చేర్చి అయినను ప్రతి దినము 6 - 8 మాత్రలు సేవించుచున్న నోటి సువాసన కలిగించి గట్టిపదార్థములు జీర్ణించి పడిశము, దగ్గు, జ్వరము, ఇత్యాదివాటిని రానీయదు. వచ్చినను త్వరగానే గుణపరచుననియు లక్షాంతర జనులు సేవించుచు పొగడుచున్నారు.

శ్రీ సీతారాఘవ వైద్యశాలా
బసవనగుడి పోస్టు బెంగుళూరు-4

అన్ని పనులు పూర్తిచేసి, అందంగా సింగారించుకొని నాకు ఎదురువచ్చింది. ఆమెనుచూసి నేను, నన్నుచూసి ఆమె అలానే కొన్ని క్షణాలవరకు నిలుచుండి పోయాము. నేను కొంచెం ముందుగా తేరుకొని మల్లెలను చేతికందివ్వబోయాను. ముందు సిగ్గుపడింది. "ఊ తీసుకో!" అన్నాను నేను. తలచూపించింది. నాలో నేనే పొంగిపోయాను. తలలో మల్లెలదండ తురిమిన తరువాత నా కంటికి ఆమె 'వసంత లక్ష్మి'లా కనిపించింది.

"వాసంతీ!" అని నిండుగా పిలిచాను. అంతవరకు ఆమెకు పేరేలేదు. మరెవరికో అనుకొందేమో పలకలేదు. ఉలకలేదు.

"మరెవరో కాదు నీవే! నా జీవితంలో వసంతాన్ని సృష్టించిన నిన్ను ఈనాటినుండి 'వాసంతీ!' అని పిలుస్తాను" నా మాటవిని సిగ్గుతో మొగ్గయి తలవంచుకొంది క్రీగంటతో నన్నే చూస్తుందని నాకు తెలుసు. అంతటి ముగ్ధమోహన సౌందర్యరాశిని నేనింత వరకు ఎక్కడా చూడలేదు.

"వాసంతీ! ఇటు.... నావైపు ఒకసారి చూడు" ముఖం పైకి ఎత్తలేదు. 'పోనీ నేనంటే నీకు ఇష్టమేనా?"

ఆమె అలానేఉంది. నేను సుతారంగా చుబుకాన్ని ఎత్తి "చెప్పు వాసంతీ!


"ఇష్టమేనా?" మళ్ళీ అడిగాను.

కనురెప్పలు "టప" "టప" లాడించింది, ఏదో చెప్పుతున్నట్లుగా.

నాకర్ధం కాలేదు.

"వాసంతీ! నాకర్థమయ్యేలా చెప్పు"

విజయా! నీకు గుర్తుందనుకొంటాను. మన కాలేజీ లలితకళా సమితికి విద్యార్థి ప్రతినిధిగా నేనుఉన్నపుడు అంతవరకు కాలేజీ చరిత్రలో లేని మూకాభినయం అన్నదాన్ని ప్రవేశపెట్టాను. నోట మాటలేకుండా, హావభావాలతోనే విషయం అర్ధమయేలా చెప్పాలి.




ఆ సంవత్సరం అందులో నాకే మొదటి బహుమతి వచ్చింది. అలాంటి నేనుకూడ వాసంతి కనులలోని భాషను అనువదించలేక పోయినందుకు ఆశ్చర్యంగా ఉండేమో నీకు. కాని నాది నటన. అర్ధమౌతుంది. ఇది నిజం. అసలైన నిజం. అంత తేలికగా అర్ధంకాదు. చూడు విజయా! నిజానికీ, నటనకీ ఎంతదూరమో!

అతి మెల్లగా తలపంకించింది. 'ఇష్టమే' అన్నట్లు అంతలోనే లోనికి వెళ్ళిపోవాలనుకొంది. నేను చేయిపట్టుకొని ఆపేసి, "మరి పెళ్ళి విషయంలో ఏమంటావు?" ఇష్టమేనా? అదే అదను అనుకొని అడిగేను నేను. నా మాటవిని ఒక్కసారి ఆశ్చర్యంగా నావైపు చూసింది. నేను స్థిరంగా కనిపించేసరికి సిగ్గుతో మొగ్గయి పులకించిపోయింది. మళ్ళీ తలవంచుకొంది ఆ అందమైన కనులలోని భాషను చదవాలనుకొని మరోసారి ఆ ముఖాన్ని ఎత్తాను.' చెప్పు వాసంతీ!' అని మళ్ళీ అడిగాను నావైపు ఒక్కసారిచూచి కనురెప్ప లాడించి వాల్చుకొంది.

ఆ చూపులో నేను మెరిసిపోయాను. నాచేయి విదిలించుకొని వెళ్ళిపోవాలని మళ్ళీ ప్రయత్నంచేసింది.

ఆ కనులలోని భావం ఈసారి కొంచెం అర్ధం అయింది. పొంగిపోయాను. "వాసంతీ! నేను భగ్నప్రేమికుడిని. ఆ విషయం మరచిపోయావేమో! ఈసారిచెప్పు ఇష్టమేనా?" నా గొంతు బొంగురుపోయింది.

"ఇష్టమే!" అన్నట్లు మరీ దృఢంగా చెప్పింది వెంటనే వెళ్ళిపోవాలని రెండడుగులు వేసింది.

"వాసంతీ! ఆగుమరి ...." ఆగిపోయింది." వదినకు ముహూర్తం పెట్టించమని ఉత్తరం వ్రాపేస్తాను" చిరునవ్వులుచిందిస్తూ నేను అంటుంటే ఆమెనుబుగ్గలమీద మెరిసిన కెంపులు నాకంట పడకుండా చేతులతో ముఖాన్ని మూసుకొంది.

విజయా! వదినవచ్చి వాసంతిని చూసి సంతోషించింది. నా ముఖంలో చాలా రోజులకు కాంతివిచూసి మురిసిపోయింది. పెళ్ళయిపోయింది. కొత్త కోడలుగా మా యింటిలో కుడికాలు పెడుతున్నప్పుడు మా ఇల్లు స్వర్గంలా

అతి స్వల్ప వ్యవధి
లోనే అసాధారణమైన పాఠక
జనాదరణ పొందిన
రావి శ్రీమన్నారాయణ
సరికొత్త
నవలలు

1. హనీమూన్
2. లేడీ టైపిస్ట్
3. నిప్పులాంటి మనిషి
4. ఎందరో భక్తులు!
5. మహా మేధావి

ఒకో నవల
ఖరీదు రు. 5-00
పాఠకులకు ప్రత్యేక
తగ్గింపుధర! పోస్టేజితో
సహా ఏ మూడు నవలలయి
నా రు. 10/- మాత్రమే!
ఒక నవలయితే రు. 4/-
నేడే వ్రాయండి!

ప్రతాప్ పబ్లికేషన్స్
మాచవరం - విజయవాడ-4.


కనిపించింది నాకు.

వదిన ప్రేమతో, పర్యవేక్షణలో వాసంతి మరీ మారిపోయింది ఇప్పుడు చిన్న చిన్న మాటలు చెపితే కాగితంమీద వ్రాయగలుగుతోంది. ఇక ఫర్వాలేదు ఒక్క నాతోనేకాదు అందరితోనూ మాట్లాడగలదనిపించింది.

విజయా! ఇక్కడే నాకో చిలిపి తలపు కలిగింది. వాసంతికూడ నీలా రచయిత్రి అయితే! ఆవేళరాత్రి పడుకోబోయేముందు "వాసంతీ! ఏదైనా కథ వ్రాయకూడదూ?" అన్నాను పరిహాస [illegible] నవ్వింది ఆ నవ్వులో ఎన్ని వెన్నెలలు కురిసాయో!

"ఏమంటావు?" రెట్టించాను నేను. 'పోండి' అన్నట్టుచూసింది. ఆఖరుకు నా కౌగిలిలో ఇమిడిపోతూ చెప్పింది — వీణ కావాలని! మురిసిపోయాను నేను. తనలో అనుక్షణము రేగే రాగాలను అనురాగాలను, సరాగమాలగా చేసి నా మెడలో వేయాలనేమో! నన్ను మురిపించి మరపించాలనేమో!

వీణవచ్చింది. సంగీత విద్వాంసుడూ వచ్చాడు. గణపతిని పూజించి వాణిని తలచుకొని వీణను చేత పట్టుకొని 'స. ప. స లు' పలికిస్తున్నప్పుడు నాకంటికి అపర సరస్వతీదేవిలా కనిపించింది.

ఆవేళ నర్సింగ్ హోమ్‌నుండి వచ్చేసరికి పదిగంటలు దాటిపోయింది. గేటు తెరచి నిలయానికి వచ్చేసరికి వీణానాదం నా కర్ణరంధ్రాల్లో తీయగా ప్రతిధ్వనిస్తూ వుంది నన్ను నేను మరచిపోయాను.

ఇంటో మెల్లగా అడుగుపెట్టాను. నా ఫోటోముందు కూర్చొని పరవసించి వీణ వాయించుకొంటోంది. కాదు....ఎదలోని తలపులను నాతోనే చెప్పుకొంటోంది.

"రాగస్మృతులు అనురాగపు కృతులు
మురళిపైన మ్రోగించవె కృష్ణా!
పూజలేదు నైవేద్యము లేదు
మెడలో వేయగా హారములేదు
ధూపములేదు దీపములేదు
స్తోత్రముచేయగ గాత్రములేదు
........................"

ఆమె గళమెత్తి ఆలపిస్తుందా అని అనిపించింది. మ్రోగుతున్నది వీణ కాదేమో! అంత శ్రావ్యంగా, అంత మధురంగా, అంత భావయుక్తంగా మ్రోగగలది ఒక మానసవీణ మాత్రమే! జీవంలేని మామూలువీణ సరాగాలను పలికించలేదేమో!

ఎంతకీ నారాకను గుర్తించకపోవటంతో నేనే వెనకవైపునుండివెళ్ళి అమాంతంగా ఆమెను కౌగిలించుకొన్నాను. మొదట గతుక్కుమంది అది నేనే కావటంతో కౌగిలి మరీ బిగించింది.

విజయా! వాసంతిని తలచుకొని నేను గర్వించే సన్నివేశం మరొకటుంది. ఆనాడు రాత్రి ఒంటిగంట దాటిపోయినా ఇద్దరిలో ఎవ్వరికీ నిద్రరాలేదు. ఒకరి కౌగిలిలో ఒకరు ఒదిగిపోయి పరవసించిపోతున్న సమయమది. ప్రపంచాన్నే మరిచిపోతున్న సమయమది.

ఆ సమయంలోనే కాలింగ్ బెల్ మ్రోగింది నాకు వినిపించినా ఆ స్వర్గం నుండి దిగిరాదలచుకోలేదు. వాసంతే వెళ్ళి తలుపు తీసింది. ఆమె వెనుకనే ఒక అబ్బాయి వచ్చాడు అతని వదినకు పరిస్థితి ప్రమాదంగా వుందట. ఒక్కసారి నన్ను వచ్చి చూడమంటున్నాడు. అంతరాత్రివేళ ఒంటరిగా నాలుగుమైళ్ళు నడచివచ్చిన అతన్ని చూసిన తరువాత వెళ్ళాలనిపించింది. అతనికి వదినమీద గల ప్రేమ నన్ను మరీ ముందుకు త్రోసింది. కాని వాసంతి బాధ పడుతుందేమో అని మౌనం వహించాను. అది చూసేమో వాసంతి నావైపు ఒక్కసారి చూసింది. "వెళ్ళండి. నేనేమీ బాధ పడను. సాటి మనిషిని కాపాడండి మీ కర్తవ్యాన్ని నిర్వహించండి" అన్న భావం ఆ చూపులోనే వుంది వెంటనే సర్దుకొని ఆ అబ్బాయి నా కారులో కూర్చుండబెట్టుకొని వెళ్ళిపోయాను.

విజయా! ఈ స్థితిలో మరో 'స్త్రీ' ఇంతటి త్యాగం చేయలేదేమో. పవిత్రమైన నా వృత్తి ధర్మంకోసం తన సుఖాన్ని కూడ వదులుకొన్న వాసంతిని తలచుకొని నేను గర్వించకుండా ఉండలేకపోతున్నాను.

వాసంతి ప్రేమలో నా జీవితం హాయిగా, సాఫీగా వెళ్ళిపోయింది. నేను అదృష్టవంతుడిని. నిన్ను పొందలేకపోయినా, నీ ప్రతిరూపంలాంటి వాసంతిని పొందగలిగాను. నువ్వు సుఖంగా, సంతోషంగా వున్నావని తెలిస్తే నేనూ, వాసంతీ సంతోషిస్తాము. ఈ జాబు వ్రాయటానికి కారణం కూడ వాసంతే విజయా; "అక్కను, బావగారిని రమ్మని ఉత్తరం వ్రాయండి. ఒక్కసారి చూడాలనివుంది" అని అంటూ నేవుంది.

మీ ఇద్దరూ ఎప్పుడువస్తారో తెలియచేయి. నీకోసం వాసంతి చీర సారెతో సిద్ధంగా వుంది! మీ దంపతులకు స్టేషన్‌కు వచ్చి స్వాగత మిస్తాము.

సౌభాగ్యవతిగా, సుమంగళిగా కలకాలం వర్ధిల్లమని, 'స్త్రీ'గా అన్ని సుఖాలు అనుభవించమని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను.

నీ సుఖంకోసం పరితపించే
డా॥ వేణు.

ఉత్తరాన్ని ఒక్కసారి పూర్తిగా చదువుకొని, వాసంతి చేత చదివించి పోస్టు చేసాడు వేణు.

* * *

తన రాకను తెలియచేయకుండా రాదనుకొన్న విజయలక్ష్మి, ఇంటి గేటును ముందుకు త్రోసుకొని లోనికి రావటం చూసిన డాక్టర్ వేణు ఆశ్చర్యపోయాడు మొదట. అందులోనే ఏదో ఆనందం. శరీరం ఒక్కసారిగా పులకించింది.

'విజయా!' ఆనందం పట్టలేక ఉన్నపళంగా ముందుకు వచ్చాడు. ఆ పలుకులో జన్మజన్మల అనుబంధం ఉంది. సూర్యుడికీ, చంద్రుడుకీ మధ్యనున్న సంబంధం ఉంది. మితిమీరిన సంతోషంతో విజయకు నోరు పెగలలేదు. చిరునవ్వు మాత్రం చిందించగలిగింది. హాలులోనికి తీసికొనివచ్చి.

"వాసంతీ! నీవు కొలిచే దేవత నీ ముందు ప్రత్యక్షమైంది. చూడు' అంటూ లోనికి గావుకేక వేసాడు. పరిహాసమనుకొన్న వాసంతి రాలేదు.

"వాసంతీ! మరీ ఆలస్యం అయితే దేవతలకు కోపం వస్తుంది" అతని మాటలు వింటున్న విజయకు ఏదోలా వుంది. వాసంతి వచ్చింది అచ్చం తనలా నేడున్న ఆమెనుచూసి ఆశ్చర్యపోయింది. ఆమెను తలచుకొని పొంగిపోయింది' అక్కయ్యా! నీవు దేవతవు

మా ఖాతాదారులకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

# టి. కె. రత్నం లేటెస్టు ఇంజనీరింగ్ వర్క్సు

ఆర్. టి. సి. బస్సుస్టాండు వద్ద గుంటూరు

★ మా వద్ద మీకు నచ్చిన విధముగా యీ క్రింది ఐటములు తయారుచేసి సకాలమునకు యివ్వబడును. ★

1. కాంపౌండు గేటులు
2. విండో గ్రిల్సు
3. వరండా గ్రిల్సు
4. కొలాప్సిబుల్ గేట్లు
5. గృహములకు, వైద్యశాలలకు, ఆఫీసులకు కావలసిన ఫర్నీచరు

★ మా వద్ద సరికొత్త డిజైనులు కలవు

# ప్రణయ సంక్రమణం

పుష్యమి

★

పల్లెపడుచు వన్నెకాని
గని మెల్లగ కనుగీటెను
గూటిలోని రామ చిలుక
గోరువంక వేచెను !

జంటగూడి పాలపిట్ట
పరిగపంట లేరుకొనెను
కళ్ళముందు ధాన్యలక్ష్మి
పెళ్ళికూతురై నిలచెను !

చలి చలిగాలులు ఎదలో
చక్కిలిగింతలు పెట్టెను
వలపువెన్నెలల నందిట
సిగ్గుమొగ్గ వికసించెను !

సుప్తమైన అవనీస్థలి
సోయగాలు విరబూసెను
మరులు మేలి ముసుగులో
మంచుముత్యములు పొదిగెను !

కన్నెపిల్ల ముగ్గులలో
వన్నె చిన్నెలను నింపెను
చెలరేగిన ప్రణయ జ్వాల
భోగిమంటగా ఎగసెను !

వారి అంతటి పురుషుని తిరస్కరించ గల 'శ్రీ' ఎవ్వరూ ఉండరేమో! అయినా నీవు వారిని ఎంతగాఢంగా ప్రేమించినా, నీ తలితండ్రుల మాట కోసం వారిని వదులుకొన్నావు. అంతే కాదు నాలాంటి స్త్రీకి ఒక ఆధారాన్ని కల్పించి నన్ను తరింపచేసావు. నా ఈ జీవితం అంతా నీ భిక్షే! ఆనాడే నీవు వారిని చేసికొని వుంటే నేను ఏమయ్యే దానినో...." అని లోలోనే తలపోసు కొంటూ ఆమె పాదాలమీద ఒరిగిపో యింద

"విజయా! వాసంతిని చూసావుగా" ఇప్పుడు చెప్పు వాసంతి ఉంటే నాకు స్వర్గం కూడ అవసరం లేదంటే ఏమం టావు?" అంటూనే విజయవైపు గర్వం గా చూసాడు వేణు. చూస్తూ ఉండగానె అతని ముఖంలోని రంగులు మారిపో యాయి.

"విజయా!" శ్రీవారిని తీసికొనిరా లేదా? అనుమానంతో అడిగాడు, జవా బుగా మంగళసూత్రం లేని మెడ కన్పి స్తున్నా విజయ విషాదంగానవ్వింది. 'విజయా చెప్పవూ! పోట్లాడుకొన్నారు కదూ!" తనకుతను సమర్థించుకొంటు న్నది.

అంతవరకు విజయ పాదాలమీద ఒరిగివున్న వాసంతి లేచి విజయను పరికించి చూసింది. వేణుతో కళ్ళతోనే ఏదో చెప్పింది. విజయకు ఏమీ అర్థం కాలేదు. కాని అర్థమయిన వేణు ఏదో అఘాతంలోనికి పడిపోయాడు.

"విజయ! నిజమేనా? వాసంతి అను మానిస్తున్నది నిజమేనా?"

"నిజమే!" అన్నట్లు తలపంకించింది విజయ నమ్మలేకపోయాడు వేణు.

"ఎందుకిలా చేసావు విజయా! పెళ్ళి చేసికొని శ్రీవారితో కలిసివస్తే చూడా లని అనుకొన్నాను. ఇలా చేస్తావని నిన్ను నమ్మనలేదు" ఎంతో బాధతో అంటున్నాడు. అతనిలోని బాధను చూస్తూ విజయ మరీ చలించిపోయింది. అలాగే అతనివైపు చూస్తూ నిలచిపోయింది. 'వేణూ! నిన్ను ప్రేమించిన నా హృద యంతో మరో మనిషిని ప్రేమించలేను. నేను 'శ్రీని' అందుకే పెళ్ళిచేసుకో లేదు. తన హృదయంలోని భావాన్ని ఆ చూపులోనే పెట్టింది ఆమె.

"విజయా! నువ్వు 'శ్రీ'వి పెళ్ళి నీకు అతి ముఖ్యం. పెళ్ళి కాకుండా ఒక పరాయి పురుషుని ఇంటికి ఇలా వస్తే ప్రజలు అపార్థం చేసుకొంటారు. నీతలమీద ఒక అభాండాన్ని వేస్తారు. నీకింకా ఎప్పుడు తెలుస్తుంది విజయా!" లోలోనే అనుకొంటూ మధనపడుతు న్నాడు అతను.

"పోనీ విజయా! ఒంటరిగావచ్చి ఇక్కడ ఏం చేద్దామనో చెప్పు!" ఆ కంఠంలో వల్లమాలిన అభిమానం వుంది. దానివెనుక తీరని వ్యధవుంది.

వాసంతి విజయ వైపు తిరిగింది.

"చెప్పు విజయా!" మళ్ళీ అడిగాడు వేణు.

"ఈ స్వర్గంలోనే వుండిపోవాలని అనుకొంటున్నాను!" అతిశాంతస్వరంతో అంది.

"విజయా!"

" ...................."

"ఆ అర్హత మరి నీకులేదు. 'ఎం దుకు' అని అడిగే అర్హతకూడలేదు. అయినా చెప్తాను...." అటు విజయ, ఇటు వాసంతి ఆతృత చెందారు.

"విజయా! ఆనాడు నా హృదయంలో అంతంకాని తపనను లేవదీసి, నా హృదయాన్నే బ్రద్దలుచేసి వెళ్ళిపో యావు. వెళ్ళిపోయావని నీలో తప్పు లెంచటం లేదు. నిన్ను నిందించటమూ లేదు. నా పరిస్థితిని ఆలోచించుకోమం టున్నాను. సువాసన లీనుతూ, మైమర పింపచేస్తూ ఉన్న అందమైన ఉద్యాన వనాన్నే మండుటెడారిగా చేసి వెళ్ళిపో యావు. నా జీవితాన్నే మసిచేసి వెళ్ళి పోయావు. నన్ను మళ్ళీ మనిషిని చేసి, ఆ మసితోనే ఒకరూపాన్ని తీర్చిదిది, తనలోని రాగంతో అనురాగంతో నాలో

ప్రాణప్రతిష్ట చేసిందీ మధురామయి. ఆ ఘుందు ఎడారిలోనే నిత్యవసంతాన్ని సృష్టించింది. ఏమధురమూర్తి అనురాగం వల్ల నేను తిరిగి మనిషినయ్యానో ఏ మమతామయి. ఆదరాన్ని పుంజుకొని నేను జీవిస్తున్నానో, ఆ ప్రేమపూరిత హృదయాన్ని నేను వంచించలేను. ప్రేమించిన నిన్ను త్రోసివేయలేనూ. విజయా! ఆదేవత నీకోరిక సమర్పిస్తే, నాలో ఎంతటి సంఘర్షణ జరిగినా అంగీకరిసాను. ఆమెనే అడుగు విజయా! ఆమెనే అడుగు........?

ఆ బొంగురు వోయిన గొంతులోకూడ ఉద్రేకం ఉంది.

శ్రీవారిని తలచుకొని జీవితంలో మొట్టమొదటి సారిగా గర్వించింది వాసంతి. విజయ దీనంగా వాసంతివైపు చూసింది.

"వాసంతీ! నీవేచెప్పు. విజయను ఇక్కడే ఉండమ్మంటావో. వచ్చినదారినే వెళ్ళిపొమ్మంటావో చెప్పు వాసంతీ!"

వేణు అలా అంటున్నా తనకు తెలుసు. 'వాసంతి' 'ఔను' అంటుంది విజయను తన అక్కగా స్వీకరిస్తుంది' అనుకొంటున్నాడు వేణు.

వాసంతి చెప్పలేదు. ఆలోచిస్తూ వుండిపోయింది. చెప్పు వాసంతీ అంటూనే ఆ కళ్ళలోనిభావాలను అనువదించేందుకు సిద్ధమయాడు. ఆ అందమైన కళ్ళలోని భాషను అర్థం చేసికొన్న వేణు గద్గద కట్టుకుపోయాడు.

"ఆమె ఇక్కడఉండటం నాకిష్టంలేదు!"

"వాసంతీ!"

"ఔను నాకిష్టం లేదు!"

"వాసంతీ!"

ఆమెను దేవతగా పూజించగలను. ఆరాధించగలను. కాని నా సవతిగా నేను ఆమెను చూడలేను. నాభర్త ప్రేమానురాగాలను నేనొక్కదానినే అనుభవించాలి. నాభర్త హృదయంలో నా ఒక్కతికే స్థానం వుండాలి. మరో 'స్త్రీ' వచ్చి ఆ హృదయంనుండి నన్ను తోసివేసినా, ఆ హృదయంలోనే నాతోపాటు స్థానం ఏర్పరచుకొన్నా నేను సహించలేను. నేను 'స్త్రీ'ని."

"వాసంతీ!" గర్వంతో, సంతోషంతో తనకు తను మైమరచిపోయాడు వేణు విషయం విన్న విజయ నిండుగా నవ్వుకొంది.

ఆనాటి రాత్రి వేణు వాసంతిని కౌగిలిలోనికి తీసికొంటూ "వాసంతీ! నిన్ను నేనేకాదు, నన్నుకూడ కాపాడుకొన్నావు. విజయ ఇక్కడే ఉంటే నేను ఎంతటి మానసిక సంఘర్షణను ఎదుర్కోవలసి వచ్చేదో ఆ భగవంతునికే తెలియాలి. నీ భర్త కనీసం మానసిక శాంతికి దూరమైనా నీవు భరించలేవు. నువ్వు 'స్త్రీ'వి వాసంతీ!" అన్నాడు.

ప్రణయగీతాలు

సినిమాలో ప్రేమగీతాలు అవసరం. ఆగీతం ప్రేక్షకుల హృదయాల లోని తపనను, ఆవేదననుతగ్గిస్తుంది. ఊరట కలిగిస్తుంది. ద్వేషాన్ని గురించి ఎవరూ పాట వ్రాయలేదుగదా!

—రిచర్డ్ రోజర్స్

"అక్క ఇక్కడే వున్నా నా కష్టం తరం లేదు. నేను ఏమాత్రం బాధపడను కూడ. కాని అక్కను నన్ను చూసి మీరు బాధపడతారని నాకు తెలుసు. అందుకే అంతకఠినంగా ప్రవర్తించాను. 'స్త్రీ' హృదయాన్ని చాటుగా పెట్టుకున్నాను. అక్కయ్యను బాధపెట్టాను, ఏమనుకుంటుందో!" అంటూనే తనకు తానుగా అతని బాహు పరిధిలో ఇమిడిపోయింది.

"ఎవరు ఏమనుకొన్నా నువ్వు స్త్రీవి వాసంతీ!"

విజయ ఆ మరునాటి ఉదయమే వెళ్ళిపోయింది. ఒక వారం రోజులకు విజయనుండి ఉత్తరం మాత్రంవచ్చింది.

ప్రేమమూర్తి డా. వేణుగారికి,

నమస్కారములు.

నేను పవిత్రంగా గాఢంగా ప్రేమించిన మనిషి నాకు దూరమైనా సుఖంగా ప్రశాంతంగా వుండాలనే నేను, కోరుకొనేది. ఆ తీయని తలపులోనే ఆత్మానందాన్ని అనుభవిసున్నాను. ఒక దీర్ఘ వ్యవధి తరువాత మీ ఉత్తరం చూచి ఎంతో సంతోషించాను. మీ అమర దాంపత్యానురాగాన్ని ఒక్కసారి నా కళ్ళతో చూడాలనిపించింది. చూసి మురిసిపోవాలనిపించింది. అందుకే వచ్చాను. మీ జీవితంలో మళ్ళీ ప్రవేశించాలని నాకు లేనేలేదు. ఆ అర్హత నాకు లేదనీ తెలుసు. చూసినతరువాత అంతా స్వర్గమనిపించింది. ఆ స్వర్గంలోనే వుండిపోవాలనుకొన్నాను, ఒక ప్రేక్షకురాలిగా మాత్రమే! అంతే!! అంతకుపైగా నా మనసు పోలేదు.

వాసంతి అదృష్టవంతురాలు. వాసంతికి మీ హృదయంలో నున్న స్థానాన్ని ఆక్రమించుకోవాలనికాని, ఆ హృదయంలోనే వాసంతితో పాలు పంచుకోవాలని గాని నాకు లేదు. సాటి'స్త్రీ' సౌభాగ్యాన్ని దోచుకోగల హృదయం నాకు లేదు.

నేను ప్రేమించిన మనిషి నామూలంగా ఎంత లేశమైనా బాధగాని మానసిక అశాంతిగాని అనుభవిస్తే నేను భరించలేను. నేను 'స్త్రీ'ని. చెల్లి వాసంతికి నా హృదయపూర్వక ఆశీస్సు లందచేయండి. ఆమె మూగదని ఎవరన్నా నేను అంగీకరించను.

జన్మ అనేదే నిజమైతే, వచ్చే జన్మలో నా సంపూర్ణ 'స్త్రీ'త్వాన్ని పణంగా పెట్టి అయినా మిమ్ములను శ్రీవారిగా పొందుతాను. మరి ఉంటాను.

మీరు ఎప్పటికీ నావారే

అని అనుకొనే

మీ

విజయలక్ష్మి.

పూర్తిగా చదువుకొన్న వేణు, వాసంతికి దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచారు.

★